Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 09 శనివారం సంపుటి : 28 సంచిక : 266


# కూటమి ప్రభుత్వం కాదు... క్రూర ప్రభుత్వం

- ప్రతిపక్ష ఎమ్మెల్యే అంటే లెక్క లేదా?
- తప్పుడు కేసులకు భయపడేదే లేదు
- మీడియాతో ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 08): ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రతీకార చర్యలతో రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది కూటమి ప్రభుత్వం కాదు క్రూర ప్రభుత్వమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అవినీతి తిష్ట వేసిందని అరాచక పాలన జరుగుతుందని అన్నారు. గడిచిన ఐదు నెలల కాలంలో ప్రజా వ్యతిరేక చర్యలతో పాటు ప్రశ్నిస్తే అంతం చూస్తామంటూ హెచ్చరిస్తున్న ఈ కూటమి ప్రభుత్వాన్ని చూస్తున్నామన్నారు. గడిచిన ఐదు నెలల కాలంలో అత్యాచారాలు, హత్యలు జరిగాయి అన్నారు. సోషల్ మీడియాలో గతంలో ప్రశ్నించిన వారిపై ఇప్పుడు చర్యలు ఎందుకు తీసుకుంటున్నారో ఎవరికి అర్థం కాని విషయం అన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆకర్షితులై పట్టం కట్టారని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రతీకార ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిందన్నారు. ప్రశ్నిస్తామన్న నాయకులు ఎక్కడికి పోయారో అర్థం కాని విషయం అన్నారు. రాష్ట్రంలో అక్రమ బియ్యం, అక్రమ ఇసుక, పేకాట క్లబ్బులు, యధేచ్ఛగా సాగుతున్నాయి అని అన్నారు. వాటి విషయాన్ని ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం మన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడతామనడం న్యాయబద్ధమేన అంటూ ఆయన ప్రశ్నించారు. అమరావతికి దగ్గర గుంటూరు, విజయవాడ కేంద్రంగా అక్రమంగా పేకాట క్లబ్బులు జరుగుతున్నాయని ప్రజలు నాశనం అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వాటిని నిషేదిస్తే, కూటమి ప్రభుత్వం కోట్లు గడిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధంగా గెలిచిన నాయకులకు విలువ ఇచ్చే స్థితిలో ఈ కూటమి ప్రభుత్వం లేదన్నారు. అధికారమనేది ప్రజలు ఇచ్చారని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి విలువ ఇవ్వాలని అలా కాక వైకాపా సర్పంచులను

2లో

## ఆక్రమణల తొలగింపులో రాజకీయ దురుద్దేశం లేదు




- ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఆలోచన లేదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 08): మార్కాపురం పట్టణంలో రోడ్ల విస్తరణ కోసం ఆక్రమణలను తొలగించామని, ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరినో ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో ఆక్రమణల తొలగింపు చేపట్టలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జిల్లా ఏర్పడితే, జిల్లా కేంద్రం మార్కాపురం విశాలమైన రోడ్ల తో ఉండాలనే ఆలోచన, పెరుగుతున్న జనాభా కనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్డు కు ఇరువైపులా ఆక్రమణలు తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. డ్రైనేజీ కాలువల పై ఆక్రమణలు ఉండడంతో, మురుగు నీరు ప్రవహించే పరిస్థితి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ప్రధాన వీధులలో ట్రాఫిక్

2లో

## రాజీనామా చేయండి... వేతనాలు ఇస్తాం!

- ఫీల్డ్ అసిస్టెంట్లపై ఎపీఓ శ్రీనివాసరెడ్డి వత్తిడి
- ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలీకుండానే మస్టర్ల హాజరు
- విచారణ అధికారికి తెలిపిన ఎఫ్ఎ లు

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న చేస్తున్న పీల్డ్ అసిస్టెంట్లపై వివక్ష చూపిస్తూ ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. పిర్యాదు పై




2లో

## గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్





2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
09 శనివారం , నవంబర్ 2024

## కూటమి ప్రభుత్వం కాదు... క్రూర ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

విస్మరించిన ఘనత, వారికి నిధులు మంజూరు చేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొనటం ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. గెలిచిన నాయకులకు సంబంధం లేకుండా ఓటమి చెందిన నాయకులకు ప్రోటోకాల్ చేయడం ప్రభుత్వ అధికారుల పని తీరుకు నిదర్శనంగా మారిందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవకతవకల పై రాష్ట్ర, జిల్లా పై అధికారులకు విన్నవించిన చర్యలు మాత్రం శూన్యమన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులు తాను పెట్టిన పోస్టులకు అసభ్యకరమైనరీతిలో పోస్టులు పెడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటూ ఆయన ప్రశ్నించారు.. నాయకులనే వారు వస్తుంటారు పోతుంటారు కానీ అధికారులు ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అలా కాక ఒక పార్టీకి కొమ్ము కాస్తే ప్రజలు కూడా అటువంటి అధికారులను విమర్శిస్తారు అనే విషయాన్ని అధికారులు గుర్తు చేసుకోవాలన్నారు. తమపై ఎన్ని కేసులు నమోదు చేసిన ప్రభుత్వ అవినీతిని తాము ప్రశ్నిస్తూనే ఉంటామని, కేసులు నమోదు చేస్తే బెదిరే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన అన్నారు. అధికారులు కూడా నిబద్ధతతో నిజాయితీగా విధులు నిర్వహించాలని పార్టీలకు కొమ్ముకాస్తే ప్రజల దృష్టిలో చులకన అవుతారనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మూడమంచు బాల గురవయ్య, ఒంగోలు సుబ్బారెడ్డి, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేయండి... వేతనాలు ఇస్తాం !

మొదటి పేజి తరువాయి

విచారణ చేయాలని బేస్తవారిపేట ఎపిడి కి కలెక్టర్ ఆదేశాలుజారిచేశారు.పీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన పిర్యాదు పై ఎపిడి విచారణ కు వచ్చి, మొక్కుబడి విచారణ జరిపినట్లు ఆరోపణలు వచ్చాయి.తమ వద్ద ఎలాంటి స్టేట్ మెంట్ తీసుకోకుండా వెళ్లినట్లు పీల్డ్ అసిస్టెట్లు ఆరోపిస్తున్నారు. ఎపివో శ్రీనివాసరెడ్డి రాజకీయ కక్షతో వేధిస్తున్నాడని, వేతనాలు ఇవ్వకుండా బలవంతం గా రాజీనామా చేయాలని లేకపోతే వేతనాలు బిల్లు చెయ్యనని వేధిస్తున్నట్లు వారు ఆరోపించారు. ఈ మండలానికి వచ్చింది మిమ్మల్ని తొలగించడానికే నని బెదిరిస్తున్నాడని తప్పుడు మెమోలు ఇస్తూ తమను మానసికంగా వేదిస్తున్నాడని ఎపిడి కి ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. తాము ఆఫీసుకు వచ్చినా, మీటింగ్ లో కూర్చొనివ్వడం లేదని వివరించారు. తాము రాజీనామా చేయలేదని, అందుకే వేతనాలు నిలిపివేశినట్లు విచారణకు వచ్చిన అధికారికి తెలిపినట్లు వారన్నారు. తమకు తెలియకుండానే టి ఎ, ఎ పి ఓ, కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు బయటి వ్యక్తులతో మస్టర్ వేయించి పేమెంట్ చేస్తున్నారని, విచారణ అధికారికి తెలిపారు. ఆఫీసులో వారాంతపు సమావేశాలు విచారణలో జరిగినట్టుగా తప్పుడుగా రిజిస్టర్, మస్టర్ నమోదు, గత నెల 20 న ఇచ్చిన పిర్యాదు పై తమకు సమాచారం ఇవ్వకుండానే కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు తప్పుడు నివేదికను అధికారులకు పంపినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. ఏపీఓ తమను రాజీనామ చేయమన్న విషయం ను వాయిస్ రికార్డు తో సహా ఎపిడి కి వినిపించిన్నట్లు పీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ఆక్రమణల తొలగింపులో రాజకీయ దురుద్దేశం లేదు

మొదటి పేజి తరువాయి

స్తంభించిపోయి ప్రజలు అగచాట్లు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకే ప్రజల సౌలభ్యం కోసం, పాలన సౌలభ్యం కోసం ఎంక్రోచ్మెంట్ చేశామని, 99 శాతం మంది ప్రజానీకం దీన్ని సమ్మతించారని కందుల నారాయణరెడ్డి చెప్పారు. విద్యార్థులు మహిళలు అక్రమణాల తొలగింపు పట్ల హర్షాతిరేకాల వ్యక్తం చేస్తున్నారన్నారు విశాలమైన రోడ్లతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా మార్కాపురం తీర్చిదిద్దేందుకు ఈ చర్యకు పూనుకున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారి ఆక్రమణలు తొలగించామని తెలిపారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, కనిగిరి బాల వెంకట రమణ, మొద్దు వెంకటరెడ్డి, దొడ్డ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 08): జిల్లా లోని చీమకుర్తి గరికమిట్ట లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చింతా విజయప్రతాపరెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని రుచి చూసి వంట వారికి నాణ్యతను తెలియజేశారు. అలాగే స్టోర్ రూమ్ నందు ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు, సరుకులు, వంట సామాగ్రి యొక్క నాణ్యతను, గడువు తేదీలను పరిశీలించారు. వసతి గృహంలో వంట వారికి ఆహారానికి సంబంధించి సలహాలు సూచనలు తెలియజేశారు. విద్యార్థులకు మంచి నాణ్యత గలఆహారం అందించడం వలన ఆరోగ్యం, శారీరకంగా పుష్టి, చదువుపై ఏకాగ్రత ఉంటాయని, తద్వారా విద్యార్థులు చదువులో బాగారాణిస్తారని , తద్వారా వసతిగృహానికి మంచి ఫలితాలు వెలువడుతాయని, వ్యవస్థకు మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని తెలియజేశారు. చిన్నపాటి పొరపాటులను సరిచేసుకొని ముందుకు వెళ్లాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రిన్సిపాల్ ఎం ప్రవీణ్ కుమార్, ఏ టి డబ్ల్యూ దాసరి అమర సుబ్బయ్య, వసతి గృహ అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి ని దర్శించుకున్న సిఎస్ఓ యశ్వంత్



(అగ్ని ప్రతినిధి,తిరుమల) సిఎం చంద్రబాబు నాయుడు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సియస్ఓ) తంగిరాల యశ్వంత్ శుక్రవారం శ్రీవారి ని దర్శించుకున్నారు. యశ్వంత్,తన తల్లిదండ్రులు టియన్ జగన్నాథ్, శార్వాణి లతో కలిసి ప్రోటోకాల్ దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు యశ్వంత్ కుటుంబీకులకు ప్రత్యేక దర్శనం చేయించారు. వేద ఆశీస్సులు అందించారు.యశ్వంత్ స్వగ్రామం మార్కాపురం. ఆయన తండ్రి జగన్నాథ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కాగా, ఆయన తల్లి కంభం ఎంఈఓ గా పనిచేస్తున్న విషయం విదితమే.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన తాడివారిపల్లి విద్యార్థులు



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 08): రాష్ట్ర స్థాయి రగ్బీ, సెపక్ తక్రా పోటీలకు తర్లుపాడు మండలం తాడివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు షేక్ అజీమ్ బాషా తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 బాల, బాలికల విభాగం లో గీతా రెడ్డి, నందిని, భారతి లక్ష్మి,ఏడుకొండలు అండర్ 17 విభాగం లో సెపక్ తక్రా లో శివరామ రాజు లు ఈ నెల 9,10,11 తేదీలలో కడప,కర్నూల్ జిల్లాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజీమ్ బాష, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మోడీ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గోవుల అక్రమ తరలింపును అడ్డుకున్న బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 08): హనుమాన్ జంక్షన్ నుండి ఇతర రాష్ట్రాల కు గోవుల అక్రమ తరలింపును కంభం దగ్గర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పళ్ళెం శ్రీనివాసులు,నాగేంద్ర,బజ్జీల శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఎస్ నాయకులు బాదం కళ్యాణ్, హిందూ సంఘాల నాయకులు అడ్డుకొని బేస్తవారిపేట పోలీస్ ల కు అప్పగించారు. వాటికి కంభం మార్కెట్ యార్డ్ లో ఆవాసం కల్పించ గా వాటిని పరిశీలించడం కోసం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,యువ నాయకులు కె కృష్ణ గోవులను అక్రమ తరలింపును అడ్డుకున్న బీజేపీ నాయకులను కలసి వారిని అభినందించి గోవు ల ను కాపాడడం ప్రతి హిందువు బాధ్యత గా భావించాలని కోరారు. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ పోలీసు డిపార్ట్మెంట్ ఇటువంటి అక్రమతరలింపులు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ అక్రమ తరలింపుకు సహకరించిన వారిని గుర్తించి, వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు కోరారు.

## కాశీనాయన కుంట కు కొలతలు వేసిన అధికారులు




అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 08): గిద్దలూరు నగర పంచాయితీ లోని కాశి రెడ్డి కుంట కబ్జాల ను తొలగించాలన్న ఏపీ హైకోర్టు సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం కుంట కబ్జాల ను తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మండల రెవిన్యూ అధికారి, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ లు కాశి రెడ్డి కుంట కు కొలతలు వేశారు. సర్వే అనంతరం కుంట కబ్జాదారులకు నోటీస్ లు ఇచ్చి ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు కుంట కబ్జాలను తొలగిస్తామని అధికారులు ప్రకటించారు. దీంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కాశి నాయన కుంట కబ్జాల నుండి బయట పడుతుందా అని స్థానిక ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చర్యలు తప్పవు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 08): సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చర్యలు తప్పవని సిఐ ప్రభాకర్ రావు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సోషల్ మీడియా పోస్ట్ లపై విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాట్సాప్ , ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా లో అసభ్యకరమైన. .వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్ట్ లు సృష్టించి ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్ లో పోస్ట్ పెడితే గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్ సూచనలు పాటిస్తూ నలుగురికీ ఉపయోగపడే విధంగా పోస్ట్ లు ఉండేలా చూసుకోవాలని ప్రజలను కోరారు.

## పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి



### - ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 08): రైతులు పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండలం లోని మాల్యవంతునిపాడు, యాచవరం, నాయుడుపల్లి, రాయవరం గ్రామాల లో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని, వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, కౌలు ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రబీలో సాగు చేసే శనగ, మినుము, వరి, మొక్కజొన్న, మిరప, జొన్న వంటి పంటలకు రైతులు ఫసల్ బీమా ప్రీమియం మీసేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని చెల్లించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాల్యవంతుని పాడు, యాచవరం, నాయుడుపల్లి, రాయవరం రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎఫ్ ఏ 2 పరీక్షలను పర్యవేక్షించిన యం ఈ ఓ




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 08): మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గౌతమి పాఠశాలల్లో శుక్రవారం ఫార్మేటివ్ 2 పరీక్షలను పరిశీలించి ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు యం ఈ ఆంజనేయులు తెలిపారు. మండలంలో 6 నుండి 8 వరకు 3 రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వెంటనే ఈ పేపర్లు దిద్ది విద్యార్థులకు 12 లోపు విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. 14 వ తేదీన బాలల దినోత్సవం రోజు మెగా తల్లితండ్రుల మీటింగ్ పెట్టి ప్రోగ్రెస్ కార్డ్స్ తల్లితండ్రులకు ఇవ్వాలి అని కోరారు. అనంతరం గౌతమి స్కూల్, కాలేజీ, మదర్ థెరీసా, వాగ్దేవి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లు సందర్శించి అపార్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యం ఈ ఓ తో పాటు జిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పాఠశాల,కాలేజీ ప్రిన్సిపల్స్ సి ఆర్ యం టీ కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుండారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 08): మండల వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి రెండు రోజుల క్రితం బైక్ పై వెళుతూ మేకను తప్పించబోయి అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో ఆయనకు గాయాలు అవడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సర్పంచుల ద్వారా విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వెంటనే గొబ్బూరు లోని గుండారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంతి తీసుకోవాలని, ఎటువంటి సహాయం కావాలన్నా చెప్పమని గుండా రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కి ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే తాడిపత్రి తో పాటు ఎర్రగొండపాలెం ,పెద్దారవీడు మండల కన్వీనర్ లు పాలిరెడ్డి కృష్ణారెడ్డి,ఓబుల్ రెడ్డి , బీసీ సెల్ మండల అధ్యక్షులు తోకల ఆవుల యాదవ్, సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, రమేష్ మండల నాయకులు సేనా రెడ్డి,వెన్న శివ కృష్ణారెడ్డి లు పరామర్శించారు.



## ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై నేడు,రేపు ప్రత్యేక డ్రైవ్

అగ్ని న్యూస్,కొమరోలు (నవంబర్ 08): మండలంలో శని, ఆదివారం ఓటర్ల సవరణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం అన్ని పోలింగ్ బూత్ ల వద్ద నిర్వహించడం జరుగుతుందని కొమరోలు తహసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఓటర్ కార్డులో పేరు మార్పు చేసుకోవడం, ఇంటి నెంబర్లు మార్చుకోవడం, పాత ఫోటోలు స్థానంలో కొత్త ఫోటోలు, బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు స్థానంలో కలర్ ఫోటోలు, అలాగే చనిపోయిన వారి పేర్ల తొలగింపు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారి పేర్లు చేర్చుకోవడం లాంటి మార్పులు చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క ఓటర్ కూడా రేపు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓట్లను సరిచూసుకొని మార్పులు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. శనివారం, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## వెయ్యి మెట్రిక్ టన్నుల పిడిఎఫ్ బియ్యం స్వాధీనం, క్రిమినల్ కేసు నమోదు



### - గుంటూరు, పల్నాడు జిల్లాలో రైస్ మిల్లుల తనిఖీ

(అగ్ని ప్రతినిధి,గుంటూరు ,పల్నాడు)జిల్లాలో 7 రైస్ మిల్లులను సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కష్ట కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందించే ఉచిత బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అదేవిధంగా సబ్సిడీ ధరలపై కందిపప్పు... పంచదార.. పామాయిల్ అందిస్తున్నట్లు తెలిపారు..పల్నాడు జిల్లా సత్తెనపల్లి రామ లింగేశ్వర ట్రేడర్స్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. రైస్ మిల్లులో వందలకొద్దీ రైస్ బ్యాగుల్లో ప్రభుత్వం పంపిణీ చేసే చౌక ధరల బియ్యాన్ని గుర్తించారు.రైస్ మిల్లులో దాదాపు 100 టన్నుల పిడిఎఫ్ రేషన్ గుర్తించి,రైసు మిల్లులో పిడిఎఫ్ రైస్ ను ఎందుకు గుర్తించలేదని స్థానిక ఎమ్మార్వో చక్రవర్తిని మంత్రి ప్రశ్నించారు.జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మెట్రాలజీ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు రైస్ మిల్లు ప్రతి బ్యాగ్ ని పరిశీలించాలని... పంచనామా చేసి... క్రిమినల్ ఎఫ్ఐఆర్ బుక్ చేయాలని.. రైస్ మిల్లును సీజ్ చేయాలని మంత్రి ఆదేశించారు.సత్తెనపల్లి టౌన్ లో సీతా రామాంజనేయ సాయి మరియు గణేష్ రైస్ మిల్ ఫ్లోర్ మిల్,శ్రీదేవి ట్రేడర్స్... రావు రైస్ మిల్ ఫ్లోర్ మిల్ కోమరపూడి గ్రామం, సత్తెనపల్లి మండలం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# శ్రీశైలం మల్లన్న దారిలో మనసు దోచే భారీ నిర్మాణం




- హైదరాబాద్ - శ్రీశైలం హైవే లో రోడ్డు విస్తరణ ప్రాజెక్టు
- వన్యప్రాణుల సంరక్షణ కోసం 30 అడుగుల ఎత్తులో ఎలివేటెడ్ కారిడార్

(అగ్ని ప్రతినిధి, హైదరాబాద్)

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో మన్ననూరు నుంచి పాతాళగంగ వరకు రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు 147.31 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్టు నల్లమల అటవీప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వు మీదుగా ఉన్న నేపథ్యంలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు రాష్ట్ర అటవీశాఖ తో ఇటీవల సమావేశమయ్యారు. ప్రతిపాదిత ప్రాజెక్టు గురించి వివరించారు. అరణ్య భవన్‌లో జరిగిన సమావేశంలో అటవీశాఖ నుంచి పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఎలూసింగ్ మేరు హాజరయ్యారు.

## 30 అడుగుల ఎత్తులో ఎలివేటెడ్ కారిడార్....

హైవే-756లో హైదరాబాద్ -శ్రీశైలం సెక్షన్ మధ్య ప్రస్తుత ట్రాఫిక్, రానున్న. కాలంలో పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని 2 వరుసల నుంచి 4 లేన్లుగా విస్తరించే ప్రణాళికను వివరించారు. వన్యప్రాణులు తిరిగే ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తామని మిగతా చోట భూభాగం లోనే రోడ్డును విస్తరిస్తామని తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ దాదాపు 30 అడుగుల ఎత్తులో ఉండే అవకాశం ఉందని పేర్కొన్నట్లు సమాచారం. ఈ మేరకు హైదరాబాద్ – శ్రీశైలం మార్గంలో 128.6 కి.మీ. నుంచి 191 కి.మీ. వరకు రోడ్డు విస్తరణ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మన్ననూరు కు ముందున్న బ్రాహ్మణపల్లి నుంచి పాతాళగంగ వరకు తెలంగాణ పరిధిలో జాతీయ రహదారిని విస్తరిస్తారు.పాతాళగంగ తర్వాత ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తుంది. తెలంగాణలో 62.5 కి.మీ. మేర రహదారిని విస్తరించాలన్నది ప్రణాళిక కాగా, ఇందులో 45.42 కి.మీ. మేర ఎలివేటెడ్ కారిడార్ వస్తుందని కేంద్ర ఉపరితల రవాణా, ఎన్‌హెచ్ఏఐ అధికారులు అటవీశాఖకి వివరించారు. రోడ్డు విస్తరణకు అవసరమయ్యే భూమి విషయమై అధికారులు క్షేత్రస్థాయి సర్వే చేశారు. నల్లమల అటవీ ప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వు లో అటవీ భూమి కావాలని అధికారులు అటవీశాఖ కు తెలిపారు.

## ఆ సమయంలో రాకపోకలు బంద్ ...

కేంద్ర ఉపరితల రవాణా, ఎన్‌హెచ్ఏఐ అధికారుల ప్రజంటేషన్ విన్న అటవీ అధికారులు పలు షరతులు పెట్టినట్లు సమాచారం. 'నల్లమల అటవీప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వులో ఎక్కువ చెట్లు నరకకుండా తక్కువ అటవీ విధ్వంసం ఉండేలా రోడ్డు విస్తరణ ప్రణాళికలో మార్పులు చేర్పులు సూచించాం. ప్రతిపాదనలు ప్రాథమిక స్థాయిలో ఉన్నాయి' అని అటవీశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం ఈ మార్గంలో మన్ననూరు చెక్‌పోస్టు నుంచి దోమలపెంట చెక్‌పోస్టు మధ్య రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు వాహనాల్ని అటవీశాఖ అనుమతించడం లేదు. రాత్రి వేళలో తిరిగే పులులు, ఇతర వన్యప్రాణులను దృష్టిలో పెట్టుకుని ఈ నిబంధన అమలు చేస్తున్నారు.

## ఎక్కి, దిగేలా ర్యాంపు లు వద్దు ...

రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు వివరించగా, ఫ్లైఓవర్ మార్గమధ్యంలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ స్పష్టం చేసినట్లు సమాచారం. లైటింగ్ అధికంగా ఉంటే వన్య ప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించినట్లు తెలిసింది.


# లారీ పై నుంచి జారి కిందపడి క్లీనర్ జమాల్ మృతి





అగ్ని న్యూస్,కంభం(నవంబర్ 08): కంభం లోని కందులాపురం సెంటర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున విషాదం చోటు చేసుకుంది. ఉల్లిపాయల లోడుతో గిద్దలూరు నుంచి మార్కాపురం కు వెళ్తున్న లారీ పై నుంచి జారి కింద పడి జమాల్ (47) అనే క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వర్షం పడుతూ ఉండడంతో ఉల్లిపాయలు తడవకుండా ఉండేందుకు పట్టా వేయడానికి పైకి ఎక్కే క్రమంలో జారి కింద పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆ సైకో లను వదిలే ప్రసక్తే లేదు.. సీఎం చంద్రబాబు



(అగ్ని ప్రతినిధి,అమరావతి)సోషల్ మీడియా అరాచకాలపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది.సోషల్ మీడియా సైకో లను వదిలేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.సోషల్ మీడియా పోస్ట్‌లపై ప్రత్యేక బృందాల నిఘా ఉంటుందని పేర్కొన్నారు.అడ్డగోలుగా పోస్టులు పెడితే అరెస్ట్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పలువురికి 179 కింద నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.సుమారు 15 వేల మంది యాక్టివిస్ట్‌లను గుర్తించి, లుక్ ఔట్ నోటీసులు ఇస్తామని హోంశాఖ వర్గాలు చెబుతున్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవం వేడుకలు



అగ్ని న్యూస్,కంభం(నవంబర్ 08): అన్ని మాసాలలో కెల్లా పవిత్ర మాసం ఈ కార్తీక మాసం.కార్తీక మాసం రాగానే ప్రతి భక్తునికి కోటి దీపోత్సవం గురించి గుర్తుకు వస్తుంది. మండల కేంద్రం కంభం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోభక్తులతో కోటి దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసంలో వెలిగే ప్రతి ప్రమిద మంగళ ప్రధమం అంటారు. అదే ఒకే చోట ఓ వెలుగుల ఉత్సవం జరిగితే వేలాది మంది ఒకే చోట చేరి దీపాలు వెలిగిస్తే అది కోటి దీపోత్సవం అవుతుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కోటి దీపోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ఈ కోటి దీపోత్సవ కార్యక్రమం తిలకించి తరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకి తీర్ద ప్రసాదాలు ఏర్పాటు చేశారు.

## సీప్లేన్ లో శ్రీశైలం రానున్న సీఎం చంద్రబాబు




### - శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు

(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు శ్రీశైలం రానున్నారు. విజయవాడ నుంచి సి ప్లేన్ లో ఆయన శ్రీశైలం చేరుకుంటారు. విజయవాడ కృష్ణా నదిలోని పున్నమి ఘాట్ నుండి శ్రీశైలం పాతాళ. గంగకు చేరుకుంటారు. అక్కడ నుండి ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటారు. ఇందుకోసం అధికారులుశుక్రవారం ఏర్పాట్లు పూర్తి చేశార. ట్రయల్ రన్ నిర్వహించారు.



# నేర నియంత్రణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్



అగ్ని న్యూస్, ఒంగోలు( నవంబర్ 08): శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా సంచరించే, నిరంతరం రద్దీగా ఉండే ప్రదేశాలలో 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. పోలీసులు, ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా, ప్రజల్లో పోలీసు వ్యవస్థ మీద నమ్మకం మరింత పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్,సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్ తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారుల పై ఎం.వి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ట్రాఫిక్ రూల్స్, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి అతిక్రమణలపై అప్రమత్తం చేస్తూ, వాటి వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



అగ్ని న్యూస్,కనిగిరి (నవంబర్ 8) పీసీపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణంలో వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏ డి ఏ వెంకటరమణ మాట్లాడుతూ రబి సీజన్ సందర్భంగా పీసీ పల్లి, వెలిగండ్ల, పామూరు, సిఎస్ పురం, హెచ్ఎం పాడు, కనిగిరి ఈ ఆరు మండలాలలో సాగు చేస్తున్న రైతులకు 25 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడం జరిగిందని, ఇంతవరకు ఆరు మండలాల రైతులకు 54 లక్షల విలువ కలిగిన విత్తనాలు సబ్సిడీపై ఇవ్వడం జరిగిందన్నారు. రైన్ ఫ్రెడ్ ప్రోగ్రాం కింద రెండు పంట నూర్పుడి యంత్రాలు వాటి విలువ ఒక్కొక్కదాని విలువ 4 లక్షలని అయితే అందులో రైతుకు రెండు లక్షల రూపాయల సబ్సిడీతో యంత్రాన్ని ఇస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులు విచ్చలవిడిగా పొగాకు పండించి నష్టపోకుండా పొగాకు బోర్డు వారు చెప్పిన షరతులకు లోబడి పొగాకు సాగు చేయాలన్నారు. పొగాకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలు వేసు కోవాలన్నారు. ప్రతి రైతు విత్తనాలు వినియోగించుకుని, ఆర్థికంగా ఎదగాలని కోరారు. అదేవిధంగా వి ఏ ఓ లు రైతు వేసిన పంటను నమోదు చేయాలన్నారు. రైతుకు ఏదో ఒక విధంగా ఒప్పించి ప్రభుత్వం ఆశించిన విధంగా మంచి ఫలితాలు వచ్చే విధంగా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి మహాలక్ష్మి, ఎంపీపీ ఆత్యల జెఫన్యాస్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, విఏవోలు, ఆరు మండలాలకు సంబంధించిన వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# పొదిలి మండలంలో పర్యటించిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్



అగ్ని న్యూస్, పొదిలి (నవంబర్ 08):జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి పొదిలి లో పర్యటించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మార్కాపురం అడ్డరోడ్డు. లోని సివిల్ సప్లైస్ గోడౌన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి సివిల్ సప్లై గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పిల్లలకి, విద్యార్థులకు నాసిరకం ఆహార పదార్థాలు వాడితే వెంటనే తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆహార విషయంలో అనారోగ్య సమస్యలు ఎదురైతే ఊరుకునేది లేదని వెంటనే తనకు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ మధ్యకాలంలో పురుగలు ఉన్న నాసిరకం రేషన్ బియ్యం వస్తున్నాయని, అవి అంగన్వాడి మరియు పాఠశాలల్లో, హాస్టల్స్ లో కూడా వాడుతున్నారని ఆరోపణలు వినిపించాయన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని ఫుడ్ కమిషన్ చైర్మన్ అన్నారు.విద్యార్థుల ఆహార విషయంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)